


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కర్నూలు నంద్యాల

బుధవారం| 20 ఆగస్టు 2025

పేజీలు 8


## శ్రీశైలం డ్యాంకు
# కొనసాగుతున్న వరద

- 10 గేట్లు14 అడుగుల ఎత్తు ఎత్తి నీటి విడుదల
- ఇన్ ఫ్లో 3,99,423 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 4,10,186 క్యూసెక్కులు
- 881.90 అడుగులకు చేరిన నీటిమట్టం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైలం డ్యాంకు వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది.డ్యాం 10 గేట్లను 12 అడుగులకు ఎత్తి సాగర్ కు నీటిని విడుదల చేస్తున్న అధికారులు మంగళవారం గేట్ల ఎత్తున 14 అడుగులకు పెంచారు.సాయంత్రం 6 గంటల సమయానికి జూరాల,సుంకేసుల,హంద్రీ ప్రాజెక్టుల 3,99,423 క్యూసెక్కుల వరద నీరు వచ్చి శ్రీశైలానికీ చేరింది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు.కాగా ప్రస్తుతం 881.90 అడుగులు,నీటి నిల్వ సామర్థ్యం 198.3623 టీఎంసీలుగా నమోదైంది. జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు30వేల క్యూసెక్కులు, హెచ్ఎన్ఎస్ఎస్‌కు 2,818 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా..నీటి ఆవిరి రూపంలో 56 క్యూసెక్కుల నీరు ఆవిరి అయింది.గడచిన 24 గంటల వ్యవధిలో కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 30,337 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 15.188 మిలియన్ యూనిట్లు, ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 39,226 క్యూసెక్కుల నీటిని వినియోగించుకొని 16.779 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు.

మిగతా 2లో


శ్రీశైలం డ్యాం 10 గేట్ల నుండి నీటి విడుదల చేస్తున్న దృశ్యం

## చంద్రన్నను విమర్శించే వాళ్ళు
# పిచ్చోళ్ళు


మాట్లాడుతున్న మంత్రి సంధ్యారాణి

- మహిళలకు చంద్రన్న ఇచ్చిన అద్భుత కానుక ఉచిత బస్సు ప్రయాణం
- సీఎంను విమర్శించే అర్హత రాష్ట్రంలో ఎవరికి లేదు..
- మహిళలు,చిన్నారుల సంక్షేమానికే ప్రాధాన్యత
- చెంచు గిరిజన అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- ఆధునిక వసతులతో అంగన్వాడీ సెంటర్ల అభివృద్ధి
- మంత్రి గుమ్మడి సంధ్యారాణి శ్రీశైలంలో గిరిజన అభివృద్ధిపై మంత్రి సమీక్ష సమావేశం

2లో



అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న మంత్రి సంధ్యారాణి

# ప్రమాణాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ , ఎస్పీ

- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా,ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో రహదారి ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశంలో ఆయన పలు కీలక నిర్ణయాలు ప్రకటించారు.కలెక్టర్ మాట్లాడుతూ ఎల్లమ్మ దేవాలయం దగ్గర జరుగుతున్న అప్రోచ్ రోడ్డును త్వరగా పూర్తి చేయాలని,

మిగతా 2లో

## పెన్షన్ తొలగించారని
# ఆత్మహత్యా యత్నం

- పెన్షన్ తొలగించారని పురుగుల మందు తాగిన దివ్యాంగుడు
- పరిస్థితి విషమం -వైద్య నిమిత్తం నంద్యాల ఆసుపత్రికి తరలింపు..
- 72% వికలత్వం ఉన్న పెన్షన్ తొలగింపు..
- కుటుంబం భారం మోయలేక మనస్థాపానికి గురై..
- తొలగింపు నోటీసు అందుకొని మనస్థాపానికి గురై పురుగులమందు తాగిన గుల్జార్ బాషా


ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి (ఫైల్)

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** పెరుగుతున్న ఆర్థిక ఇబ్బందుల్లోమనిషి జీవించాలంటేనే కష్టంగా ఉన్న ఈ రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మనుషుల జీవన విధానాన్ని

మిగతా 2లో


వైద్యం నిమిత్తం బాధితుడిని ఆసుపత్రిలో చేర్పించిన దృశ్యం

# చరిత్రకు సాక్ష్యం.. ఫోటో..

- ఐ అండ్ పీఆర్ డీడీ జయమ్మ
- ఏపీపీజేఏ నూతన కమిటీ ఎన్నిక
- ప్రెస్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు


సమావేశంలో మాట్లాడుతున్న సమాచార పౌర సంబంధాల శాఖ డిడి జయమ్మ

**కర్నూలు, మేజర్ న్యూస్ :** చరిత్రకు సాక్ష్యం ఫోటో అని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్(డీడీ) జయమ్మ అన్నారు. ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవం సందర్భంగా ప్రెస్ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎస్టీయూ భవన్‌నందు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా ఫోటో గ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి డీడీ పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడారు.

మిగతా 2లో

## పెన్షన్లు ఇచ్చేది మీరే..!
# తొలిగించేది మీరేనా..!

- నాడు అర్హులు ఎలా.. నేడు అనర్హులు ఎలా..?
- దివ్యాంగుల పెన్షన్లలో కోత ఎందుకు..?
- లబోదిబోమంటున్న దివ్యాంగులు

**కోసిగి మేజర్ న్యూస్:** ప్రభుత్వాలు మారితే ఫించన్ల తొలగింపు, రేషన్‌కార్డులు తొలగింపు వంటి వాటిని చేపడుతూ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నారు. కూటమి ప్రభుత్వం పరిపాలనలోకి వచ్చిన వెంటనే ఫించన్‌లును 2వేల నుండి 4వేలు వికలాంగులకు

మిగతా 2లో


ఎంపిడిఓకు సమస్యలు వినిపిస్తున్న దివ్యాంగులు

# చంద్రన్నను విమర్శించే వాళ్ళు పిచ్చోళ్ళు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని విమర్శించే వాళ్ళు పిచ్చోళ్ళని,ఆయనను విమర్శించే అర్హత రాష్ట్రంలో ఎవరికి లేదని మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ,గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు.గిరిజన అభివృద్ధిపై శ్రీశైలంలో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.శ్రీశైలం చేరుకున్న మంత్రికి గిరిజన శాఖ కమిషనర్ తోపాటు,నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణీయా,ఐటీడీఏ పీవో శివప్రసాద్ తదితరులు పుష్ప గుచ్చాలని అందించి స్వాగతం పలికారు.అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ..జిల్లాలో 6 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో 1663 అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తుండగా,వీటిలో 1620 ప్రధాన,43 మినీ అంగన్వాడీలు ఉన్నాయనీ 2 వర్కర్లు, 2 మినీ వర్కర్లు,40 హెల్పర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,వీటిని తక్షణమే భర్తీ చేయాలన్నారు.బాలసంజీవని పోషణ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయనీ గర్భిణీలు, బాలింతలు 6 నెలల నుండి 6 సంవత్సరాల పిల్లలకు ఉచితంగా గుడ్లు,పాలు,మల్టిగ్రేన్ పిండి తదితర పోషకాహారం అందిస్తున్నారనీ మంత్రి పేర్కొన్నారు. పథకాల ద్వారా లక్షలాది మంది లబ్ధిదారులు ఉపయోగం పొందారన్నారు.గత ఆరో నెలల్లో పిల్లల్లో పోషక లోపాలు తగ్గాయని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి అంగన్వాడీ వర్కర్లు,ఆరోగ్య సిబ్బందిని అభినందించారు. 2024లో ఏర్పడిన శిశు సంరక్షణ యూనిట్ ద్వారా ఈ ఏడాది 157 మంది పిల్లలు రక్షించబడ్డారనీ, బాల్య వివాహాలు,ఫోక్సో,బాల కార్మికత కేసుల్లో చర్యలు తీసుకున్నామని వివరించారు.సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా బాధిత మహిళలకు న్యాయ, వైద్య,కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నారన్నారు. త్వరలో స్వంత భవన నిర్మాణం ప్రారంభమవుతుందని మంత్రి పేర్కొన్నారు.ఆధునిక వసతులతో అంగన్వాడీలను అభివృద్ధి చేస్తున్నామనీ,మహిళల రక్షణకు, మర్యాదకు కట్టుబడి పని చేస్తామని మంత్రి తెలిపారు. గిరిజన అభివృద్ధే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని,వారి సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. మహిళలకు సీఎం ఇచ్చిన అద్భుతమైన కానుక ఉచిత బస్సు ప్రయాణం అని మంత్రి పేర్కొన్నారు.ఆటో కార్మికులను కూడా అన్ని విధాలుగా ఆదుకునే బాధ్యత తమదేనన్నారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలపై మంత్రి అర్జీలను స్వీకరించారు.మంత్రి వెంట టీడీపీ శ్రీశైల మండల ఇన్చార్జ్ వై.యుగంధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

**గిరిజన సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి :** చెంచు గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి కొమరం భీమ్ ఆదివాసీ చెంచు గిరిజన సంఘం అధ్యక్షుడు ఆశీర్వాదం వినతి పత్రం సమర్పించారు.శ్రీశైలం వచ్చిన మంత్రిని కలిసి గిరిజన సమస్యలు విన్నవించారు.శ్రీశైలం ఐటీడీఏ పరిధిలోని జిల్లాలోని గిరిజన గుడాల్లో నూతన గృహాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

# ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

పెద్దపాడు-హైదరాబాద్ ఎన్‌హెచ్‌కు లింక్ అయ్యే ఔటర్ రింగ్ రోడ్డు ప్రతిపాదనను మున్సిపల్ జనరల్ బాడీ ఆమోదించి ప్రభుత్వానికి పంపాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. అలాగే ఉల్చాల, గాయత్రి ఎస్టేట్ జంక్షన్ పనుల పురోగతిని వేగవంతం చేయాలన్నారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే రహదారుల్లో గుంతలు పూడ్చి, కిడ్స్ వరల్డ్ నుండి కలెక్టరేట్ వరకు రోడ్డు విస్తరణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రి, బళ్లారి చౌరస్తా, బిర్లా కాంపౌండ్, కలెక్టరేట్ సర్కిల్ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు తోపుడు బండ్లు, ఆటోలు తగ్గించే చర్యలు తీసుకోవాలని సూచించారు. నగర పారిశుద్ధ్యంపై మాట్లాడుతూ ప్రధాన కూడళ్ల వద్ద పెద్ద డస్ట్‌బిన్‌లు


హాజరైన జిల్లా అధికారులు

ఏర్పాటు చేయాలని, బళ్లారి చౌరస్తా నుండి బి క్యాంపు వరకు డివైడర్‌లను ఆకర్షణీయంగా రంగులు వేయాలన్నారు. అవసరానికి మించి ఎత్తుగా వేసిన స్పీడ్ బ్రేకర్లపై సంయుక్త తనిఖీ చేసి సవరించాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ మాట్లాడుతూ ఆలూరు-కోడుమూరు రహదారిలో గుంతలు ఎక్కువగా ఉన్నందున వాటిని పూడ్చాలని కోరారు. నగరంలో సిసి కెమెరాలకు సరైన నిర్వహణ లేకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు ఇప్పటికే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మే, జూన్, జూలైలో ప్రమాదాలు తగ్గాయని ఎస్పీ వివరించారు. ట్రాఫిక్ రూల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీడియో ప్రదర్శన వాహనం అందించాలని, దీన్ని సీఎస్‌ఆర్ కింద నేషనల్ హైవే అధికారులు పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ మహేశ్వర రెడ్డి, మున్సిపల్ కమీషనర్ విశ్వనాథ్, పంచాయతీరాజ్ ఎస్‌ఈ మద్దన్న, ఏపిఎస్ ఆర్టీసి ఆర్‌ఎం శ్రీనివాసులు, డిటిసి శాంత కుమారి, ఎన్‌హెచ్ పిడి అశోక్ కుమార్, నేషనల్ హైవే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, ప్రభుత్వ ఆసుపత్రి అధికారి సింధు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ తొలగించారని ఆత్మహత్యా యత్నం

(మొదటి పేజి తరువాయి)

మెరుగుపరిచేందుకు, ఆహార భద్రత కల్పించేందుకు సంక్షేమ పథకాలు ప్రభుత్వాలు అందించి ఆదుకుంటున్నాయి. ఇందులో భాగంగానే, వృద్ధులు, ఒంటరి మహిళలు వికలాంగులు వితంతువులు, మానసిక వ్యాధిగ్రస్తులు దీర్ఘ కాలిక వ్యాధిగ్రస్తులకు పెన్షన్ను అందిస్తూ అనాదికాలంగా పోషిస్తుంది. అయితే గత ప్రభుత్వంలో అనర్హులకు పింఛన్లు అందించిందని వాటిని తగ్గించే విధంగా కూటమి ప్రభుత్వం పెన్షన్ వేరువేతకు, వికలాంగులపై చర్యలు తీసుకునేందుకు సదరన్ క్యాంపు ద్వారా చికిత్సలు, వైద్య పరీక్షలు చేపించి తగ్గించే విధంగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే చాగలమరి మండలంలో 127 మంది దివ్యాంగుల పెన్షన్ రద్దు పరుస్తూ, సదరన్ పర్సంటేజీ తక్కువఉన్నందున తొలగించడం జరిగింది. ఇందులో భాగంగానే చాగలమర్రి కి చెందిన చాగలమర్రి గులాం భాష అనే వ్యక్తి పెన్షన్ రద్దవుతాదని మనస్థాపానికి గురై పురుగుల మందు త్రాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. ప్రభుత్వం మారి 4000 పెన్షన్ 6000 రూపాయలు పెంచి జీవనం సజావుగా సాగుతుందని ఆనందంలో ఉన్న తరుణంలో,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చేపట్టిన పాలనలో భాగంగా మండలంలో ఉన్న 723 దివ్యాంగ పెన్షన్లలో సుమారు 127 పెన్షన్లను వికలత్వ ధృకరణ పత్రాల తనిఖీలో 40 శాతం కంటే తక్కువ వికలత్వం ఉందని నోటీసులు ఇచ్చారు. 90 నుండి 100% వికత్వంతో మంచానికే పరిమితమైన కొంత మందికి వికలత్వాన్ని 70 నుండి అంతకంటే తక్కువ వికలత్వం ఉన్నట్లు నోటీసులిచ్చి వారి పెన్షన్ డబ్బులలో కొత విధించడం జరిగింది. అందులో భాగంగా చాగలమర్రికి చెందిన జి.గులాంబాషకు వికలత్వ పర్సంటేజి 40% శాతం కంటే తక్కువగా ఉందని ప్రభుత్వ అధికారులు వారికి నోటీసులు జారీ చేయండంతో పెన్షన్ రద్దు అవుతుందనే మనస్థాపంతో ఇంట్లో ఏవ్వరు లేని సమయంలో క్రిమి సంహారక మందు త్రాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన చాగలమర్రిలోని మహబూబ్ థియేటర్ సమీపంలోని రేకుల షేడ్డులో నివాసం ఉంటున్న జి. గులాంబాషకు రోడ్డు ప్రమాదంలో నడుములు విరిగిపోవడం తరువాత పశ్చవాతం వ్యాధి సోకడంతో నడవలేని పరిస్థితలో నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన సదరన్ క్యాంపులో 72% శాతం వికలత్వంతో శాశ్విత ధృవీకరణ పత్రాన్ని 2019వ సంవత్సరంలో ఐడి నెం 13183 39015011 446 అను నెంబరుతో మేడికల్ బోర్డు వైద్యులు జారచేశారు. ఇప్పుడు 40% కంటే తక్కువ ఉందని చూపడంతొ మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పోవడంతో మా కుటుంబానికి పెద్ద దిక్కు అయిన నా భర్త గులాంబాష చనిపోతే మాకెవ్వరు దిక్కు లేరని, ప్రభుత్వమే భాద్యత తీసుకోవాలని భార్య హుసేన్బీ రోదిస్తుంది. పరిస్థితి విషమంగా మారడంతో నంద్యాల కు తరలించినట్లు బాధితులు తెలిపారు. ఆదుకోవాల్సిన అధికారులే లిక్కర్‌తో కలిపి పురుగుల మందు తాగినాడని చెప్పడం కొసమెరుపు..


వై.ఎస్.ఆ... కానుక
పెన్షన్ ఐడి నెం. : 113920811
పెన్షన్ రకం : వికలాంగులు

# శ్రీశైలం డ్యాంకు కొనసాగుతున్న వరద

(మొదటి పేజి తరువాయి)

విద్యుత్ ఉత్పత్తి అనంతరం వాటి ఆ నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేశారు.అలాగే ప్రస్తుతం రెండు జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 65,436 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.అయితే ప్రస్తుతం శ్రీశైలం డ్యాంకు భారీగా వరద వచ్చి చేరుతూవుండటంతో దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# చరిత్రకు సాక్ష్యం.. ఫోటో..

(మొదటి పేజి తరువాయి)


శుభాకాంక్షలు తెల్పుకుంటున్న మీడియా ఫోటోగ్రాఫర్లు

కెమెరా కనుకున్న తర్వాత చరిత్రలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. గతంలోని ప్రజల పరిస్థితులు, ఇబ్బందులు, రాజరిక పాలన అన్ని ఎలా ఉండేది. నాడు తీసిన ఫోటోల ద్వారా నేటి సమాజానికి తెలుస్తుందన్నారు. సమాజంలోప్రతిఅంశం రేపటి తరానికి సాక్షి భూతంగా..నిలుస్తుందన్నారు.అంతటి అందమైన దృశ్య కావ్యాలను బాధించే వ్యక్తులు ఫోటో జర్నలిస్టులుఅన్నారు.వారు ఎంతోధైర్య, సాహసాలకు ఒడ్డి సమాజంలో జరుగుతున్నఅన్యాయాలను,అక్రమాలనుతమకెమెరాలో బంధించి ప్రపంచానికి అందిస్తున్న యోధులు ఫోటో జర్నలిస్టులు అన్నారు. ప్రపంచ ఫోటో గ్రఫి దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సీనియర్ ఫోటో జర్నలిస్టులను ఫోటో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్రఉపాధ్యక్షులు కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి అంజి, జిల్లా సహాయ కార్యదర్శులు శివ రాజ్ కుమార్, అవినాష్, ఫోటో జర్నలిస్టులు రఫీ, అంజి, మోహన్ బాబు,శివయ్యశెట్టి, బీవీరెడ్డి, చంద్ర వంశీ, శేషగిరి ,కె.రాజు పాల్గొన్నారు.

**ఏపీపీజేఏ నూతన జిల్లా కమిటీ ఎన్నిక:** ఆంధ్ర ప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుగా నాయకల్లు సుధాకర్, ఉపాధ్యక్షులుగా ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా మోహన్ బాబు, సహాయ కార్యదర్శిగా శివయ్య శెట్టి, కోశాధికారిగా ఎస్ఎన్డీ రఫీ, సభ్యులుగా బీవీ రెడ్డి, ఎండీ రఫీ, చంద్ర వంశీ, శేష గిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పెన్షన్లు ఇచ్చేది మీరే..తొలిగించేది మీరేనా..!

(మొదటి పేజి తరువాయి)

3వేలు నుండి 6వేల రూపాయల వరకు పెంచడం జరిగింది. దీనితో ఫించన్‌దారుల సంతోషం వ్యక్తం చేసి నాయకులకు పాలాభిషేకాలు, పూలదండలతో సన్మానించి సంతోషాన్ని వ్యక్తంచేసి సంవత్సరం పూర్తికాలోపే ఫించన్‌దారులకు కష్టాలు మొదలైయ్యాయి. ప్రభుత్వ అధికారులే ఫించన్‌లకు అర్హులని ఫించన్‌లు అందజేస్తారు. మళ్ళీ అదే ప్రభుత్వ అధికారులే అర్హులుకాదు.. అని తొలగిస్తున్నారంటూ లబోదిబో మంటూ బాధితులు మొరపెట్టుకుంటున్నారు. ముఖ్యంగా మూగ, చెవిటి, అంగవైకల్యం, కంటిచూపు కోల్పోవడం వంటి వారికి నోటీసులు జారీచేసి వచ్చేనెల ఫించన్‌లు రావని చెప్పడంతో


అధికారులు జారీచేసిన నోటీసులు

ఎంపిడిఓ కార్యాలయం, సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కొంతమంది కళ్ళు కనపడని వారు, పూర్తిగా వికలాంగులుగా ఉన్నవారు తమ తోబుట్టువులను లేక భార్యలను, భర్తలను తోడుతీసుకొని చింతకుంట, పల్లెపాడు, సాతనూరు, అగసనూరు, కోసిగి గ్రామాల నుండి ఎంపిడి ఓ కార్యాలయానికి చేరుకోవడం జరుగుతుంది. గతంలో మూగవాడని ఫించన్ ఇచ్చినవారు ఇప్పుడు మూగవానికి మాటలు వచ్చాయా.. చెవిటివానికి మాటలు వినపడుతున్నాయా.. కుంటివారికి కాళ్ళు వచ్చాయా.. కళ్ళు కనపడనివారికి కళ్ళు కనిపిస్తున్నాయా.. అనేవిధంగా దివ్యాంగులకు నోటీసులు జారీ చేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. గతంలో వైద్యాధికారులే నిర్ధారించి సర్టిఫికెట్‌లను జారీచేసి అవే సర్టిఫికెట్‌లు చెల్లవు.. మీకు వికలాంగుల శాతం తక్కువ ఉంది.. అందుకే మీకు ఫించన్ తొలగిస్తామంటే మా పరిస్థితిఏమిటని వారు ప్రశ్నించారు. ఈ సర్టిఫికెట్‌ల కొరకు నంద్యాల, తిరుపతి, కర్నూలు వంటి ఆసుపత్రులకు వెళ్ళి సర్టిఫికెట్‌లు తెస్తే ఇప్పుడు చెల్లవని చెప్పడంపై బాధితులు అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇచ్చేది మీరే.. తొలగించేది మీరే.. అంటే ఎలా.. అని ఎదో ఒకసాకుతో ఫించన్‌లు తొలగిస్తే మారి పరిస్థితి అందకారమవుతుందని బోరున విలపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి ఫించన్‌లు అలాగే వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మంత్రి బి.సికి కృతజ్ఞతలు తెలిపిన పెద్దకొప్పెర్ల సహకార సంఘం ఛైర్మెన్

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం నాడు కోవెలకుంట్ల మండలం పెద్దకొప్పెర్ల వ్యవసాయ సొసైటీ ఛైర్మెన్‌గా నియమితులైన పెద్ద వెంకటేశ్వర రెడ్డి మంత్రి బి.సిని కలిసి కృతజ్ఞతలను తెలియజేశారు.


మంత్రి బి.సితో పెద్దకొప్పెర్ల వ్యవసాయ కమిటీ సభ్యులు

# గంజాయి-మాదకద్రవ్యాల నిర్మూలన దిశగా చర్యలు చేపట్టండి



పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టర్, ఎస్పీ, అధికారులు

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల రవాణా, వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన నార్కోటిక్స్ కోఆర్డినేషన్ (ఎన్ కోర్డ్) సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని శాఖలు ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని నిర్మూలన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యూనివర్సిటీ, కాలేజీలలో వర్క్‌షాప్‌లు, ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కర్నూలు మెడికల్ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్సైజ్, రవాణా శాఖలు తనిఖీలు పెంచాలని కలెక్టర్ ఆదేశించగా, మత్తు పదార్థాలు వినియోగించే వారికి రిహాబిలిటేషన్ సెంటర్లలో చికిత్స, కౌన్సిలింగ్ అందించాలని డిఎంఅండ్‌హెచ్‌ఓకు సూచించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ మాట్లాడుతూ కెసి కెనాల్, బస్టాండ్, రైల్వే స్టేషన్ , రాత్రి పార్కులు, ఖాళీ ప్రదేశాలు, ఫ్లై ఓవర్‌ల వద్ద నిఘా పెంచుతున్నట్లు తెలిపారు. వినియోగదారులకు కౌన్సిలింగ్ చేసి మళ్లీ మత్తు పదార్థాల వైపు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైల్వే పోలీస్, లోకల్ పోలీస్, ఈగల్ టీమ్స్, ఎక్సైజ్ సిబ్బందితో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈగల్ ఎస్‌ఐ సుజన్ కుమార్ కేసుల వివరాలు వెల్లడించారు. అనంతరం కలెక్టర్, ఎస్పీ, అధికారులు మత్తు పదార్థాల నిర్మూలనపై వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు.

# డ్రగ్స్‌ని సమాజం నుండి పారద్రోలండి

**– ఇంఛార్జ్ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ పిఎస్ షావలి ఖాన్**



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుండి పారద్రోలి విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును కాపాడుకోవాలని డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పిఎస్ షా వలిఖాన్ పిలుపునిచ్చారు. మంగళవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీలో యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డ్రగ్స్ వద్దు బ్రో అనే పోస్టర్‌ను పిఎస్ షా వలి ఖాన్, వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి లోకనాథ, రాష్ట్ర హక్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్‌తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు బానిసలై తమ జీవిత లక్ష్యాలను సాధించకుండా తమ బంగారు భవితను నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండి మంచి అలవాటును అలవరచుకుంటే తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకున్నట్లు అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మహబూబ్ బాషా, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డాక్టర్ పాల్ కృపాకర్, డాక్టర్ ఎస్‌స్ మొయినుద్దీన్ హుస్సేని, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు వహించండి

**ప్యాపిలి ఎస్సై మధుసూదన్**



వాహనదారులకు సూచనలిస్తున్న ఎస్సై

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** వాహనదారులు వాహనాలను నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, ద్విచక్రవాహనాలను నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్యాపిలి ఎస్సై మధుసూదన్ వాహనదారులకు సూచించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం పట్టణ సమీపంలోని కలచట్ల రోడ్డులో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలలో హెల్మెట్ లేని, డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబందించిన సరైన పత్రాలు లేని వారికి హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం ఎస్సై మధుసూదన్ వాహనతారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ తనిఖీలలో ఏఎస్సైలు మురళీ, శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

# తగ్గని పెద్దవాగు ఉధృతి..

**– ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** ఇటీవల కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లాయి. మండలంలోని శివపురం, లింగాపురం గ్రామాల మధ్య ఉన్న పెద్దవాగు గత మూడు రోజుల నుంచి ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో మండలంలోని దాదాపు 11 గ్రామాలకు రాకపోకలు స్తంభించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసరంగా వెళ్లే వారు ప్రమాదకరంగా ఉన్న వాగును దాటుకుంటూ వెళ్తున్నారు. వరద ఇలాగే కొనసాగుతుండటంతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని లింగాపురం, కొత్తపల్లి, బండినాయినిపాలెం, పాలెం చెరువు, శివపురం చెరువులకు పూర్తి స్థాయిలో నీరు చేరుకున్నాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# సర్పంచ్‌ను అభినందించిన పాలకొలను గ్రామస్తులు



సర్పంచ్ సుజాతమ్మ, సుధాకర్ రెడ్డిలను సన్మానించిన గ్రామస్తులు

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆహ్వానితులుగా ఢిల్లీకి వెళ్లిన మండల పరిధిలోని పాలకొలను గ్రామ సర్పంచ్ చదువుల సుజాతమ్మ, హుస్సేనాపురం సింగిల్‌విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి దంపతులను గ్రామస్తులు, పంచాయతీ కార్యదర్శి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కర్నూలు జిల్లా నుండి పాలకొలను గ్రామాన్ని గుర్తించి గ్రామ సర్పంచ్‌ను ఢిల్లీకి ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. స్వాతంత్ర్య వేడుకలకు హాజరై తిరిగి గ్రామానికి చేరుకున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొలను, చింతలపల్లె పంచాయతీ కార్యదర్శి రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాలకొలను గ్రామ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పెన్షన్లు తొలగింపు నిర్ణయం వెనక్కు తీసుకోవాలి

**– అవిటివారిని ఆకలిచావుల్లోకి నెట్టకండి**

**– ప్రభుత్వ అధికారులకు గడ్డం విన్నపం**



**నందవరం, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వాలు వికలాంగుల పెన్షన్‌ల తొలగింపు చర్యలు వెంటనే వెనక్కు తీసుకోవాలని వైకాపా రైతువిభాగం రాష్ట్ర ప్రతినిధి గడ్డం నారాయణ రెడ్డి ప్రభుత్వ అధికారులకు వికలాంగుల తరుపున విన్నవించుకున్నారు. మంగళవారం తాశీల్దారు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో ఉన్న మండల రెవిన్యూ, అభివృద్ధి అధికారులు శ్రీనివాస్, ప్రవీన్ లతో పాటు ఎస్ఐ కేశవ్‌లకు దివ్యాంగులతో కలిసి వెల్లి వారి బాదలను అధికారులకు కులంకుశంగా వివరించారు. వికలాంగులకు నాటి ప్రభుత్వ అధికారులు సిఫారస్సుల మేరకు పెన్షన్ అందించారని అది తెలుసుకుని ప్రభుత్వం వారి పెన్షన్‌లో కోతపెట్టాలన్నారు. అదికారులు సిఫారస్సులతో పొందిన సధరన్ సర్టిఫికెట్లు తప్పుడువి అని సాకులతో అవిటివారిని ఆకలి చావుల్లోకి ప్రభుత్వ చర్యలు నెడుతున్నట్టు కనిపిస్తున్నాయి అన్నారు. అయితే అధికారుల సిఫారస్‌లు తప్పుడువి అయితే వాటిని ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి కాని దివ్యాంగులకు ఆ పాపాం అంటగట్టడం హేయమైన చర్యగా భావించడం జరుగుతుందన్నారు. అదే అధికారులు ప్రస్తుతం అందిస్తున్న సిఫారస్ సర్టిఫికెట్లు కూడా తప్పుగా ఉండవని ఎందుకు అనుకోడదన్నారు. దీనిని ప్రభుత్వం గుర్తించగలదా అని ప్రశ్నించారు. వికలాంగులకు తొలిగించిన పెన్షన్‌లు తక్షణ నిర్ణయంతో ప్రభుత్వం వారికి లబ్ధిచేకూరేలా చర్యలు తీసుకుని దివ్యాంగులకు న్యాయం చెయ్యకపోతే అందుకు సిఫారస్సులు అందించిన అధికారులపై న్యాయస్థానానికి వెల్లడం జరుగుతుందన్నారు. తప్పుడు ధృవీకరణ పత్రాలు అందించిన అధికారులపై చర్యలు తీసుకోకుండా అవిటివారి పెన్షన్లపై కోతలు పెట్టడం దారుణంగా ఉందన్నారు. ఇలా వికలాంగుల పెన్షన్ల కోతతో ప్రభుత్వం తీసుకున్న చర్యలకు అపకీర్తి తెచ్చిపెట్టేలా ఉందన్నారు.

# రోడ్డు ప్రమాదాలు అరికట్టేందుకు స్పెషల్ డ్రైవ్

**– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ఆగస్టు నెల రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్న డిజీపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 4నుండి 10వ తేదీ వరకు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్‌స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 491కేసులు నమోదు చేశామన్నారు. ఈ నెల 11-17వరకు వేగాన్ని మించి అతివేగంగా వెళ్లే వాహనాలపై హైస్పీడ్ డ్రైవ్ నిర్వహించి 399ఓవర్ స్పీడ్ కేసలు నమోదు చేశామని, 18-24వరకు హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలపై ప్రయాణించే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 25-31వరకు ప్రమాదాలకి ఎక్కువగా గురయ్యే ప్రాంతాలను గుర్తించేందుకు బ్లాక్ స్పాట్ గుర్తింపు డ్రైవ్ నిర్వహించనున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా ఆయా సిఐలు,ఎస్ఐల ఆధ్వర్యంలో పోలీసులు రహదారులపై వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్‌స్పీడ్, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారిపై గట్టి చర్యలు చేపట్టారన్నారు.

# సరైన పత్రాలు లేకపోతే జరిమానా



వాహనాల పత్రాలను పరిశీలిస్తున్న ఎస్సై

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వాహనదారులు సరైన పత్రాలు చూపించకపోతే జరిమానాలు తప్పవని బండిఆత్మకూరు సబ్ ఇన్‌స్పెక్టర్ జగన్మోహన్ హెచ్చరించారు. ఆయన మంగళవారం సాయంత్రం ఆత్మకూరు, నంద్యాల ప్రధాన రహదారిపై బండి ఆత్మకూరు సమీపంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. అలాగే మద్యం సేవించి వాహనాలు ఎవరైనా నడిపితే జైలు శిక్ష తప్పదని అన్నారు. మద్యం తాగినట్లు అనుమానం వచ్చిన వాహనదారులను పరీక్షించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సురక్షితమైన ప్రయాణమే అందరికి మంచిదని అన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రతిఒక్కరు నడుచుకోవాలని అన్నారు. వాహనం ఇంటి నుంచి బయటికి వచ్చేటప్పుడు సరైన పత్రాలు ఉన్నాయా లేదా అనేది వాహనదారులు చూసుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. మైనర్లు వాహనాలు నడుపరాదని తెలిపారు.

# పెన్షన్‌దారులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** దివ్యాంగుల సదరం సర్టిఫికేట్ పునః పరిశీలన అనంతరం అనర్హత పేరుతో పెన్షన్ పొందే లబ్దిదారులను ఇబ్బందులకు గురిచేస్తే వారి తరపున ఉధ్యమాలు చేపట్టేందుకు సిద్దంగా ఉన్నామని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. గతంలో 100శాతం వికలాంగత్వం ఉన్నప్పటికీ ఇప్పుడు విచారణ పేరుతో 40శాతం కూడ లేదని నిర్ధారణ చేసి పెన్షన్లు తొలగించడం అన్యాయమన్నారు. అంతేకాకుండా రాజకీయ ప్రమేయం లేకుండా గతంలో ఇచ్చిన ధృవీకరణ పత్రాలను పునః పరిశీలన చేసి, తొలగించిన పెన్షన్‌దారులను తిరిగి పెన్షన్ పొందేలా ప్రభుత్వం నుంచి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఎంపిడిఓ కార్యాలయానికి క్యూ కట్టిన పింఛన్ బాధితులు



ఇంచార్జ్ ఎంపీడీవోకు అప్పీలు చేసుకుంటున్న పింఛన్లు కోల్పోయిన బాధితులు

**బండి ఆత్మకూరు రూరల్, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో పింఛన్ల లబ్ధిదారులు నిర్ధారించడంలో అవకతవకలు జరిగాయని కూటమి ప్రభుత్వం పింఛన్లు రీ వెరిఫికేషన్ కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా బండి ఆత్మకూరు మండల వ్యాప్తంగా 171 మంది లబ్ధిదారులు అక్రమంగా వికలాంగుల పెన్షన్లు పొందుతున్నారని నోటీసులు జారీ చేసింది. ఆయా గ్రామాలలోని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు రీ వెరిఫికేషన్‌లో అర్హత పొందలేని వారికి నోటీసులు జారీ చేశారు. అలాగే తమకు అంగవైకల్యం ఉందని నిరూపించుకోవడానికి అప్పీలు చేసుకోవచ్చని ప్రభుత్వం మ రొక అవకాశం కల్పించింది. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని పింఛను కోల్పోయిన బాధితులు ఎప్పుడు కారడానికి క్యూ కట్టారు. ప్రభుత్వం జారీ చేసిన నోటీసులతో పాటు పాత సదరం సర్టిఫికేట్ పూర్తి సమాచారాన్ని జతచేస్తూ ఇన్చార్జ్ ఎంపీడీవో రామకృష్ణ వేణికి అప్పిలు చేసుకు న్నారు. పింఛన్ ధరలు చేసుకున్న అప్పిల్లును ఆన్లైన్ నందు నమోదు చేస్తామని, నోటీసులు అందుకున్న ఆ నెల రోజుల లోపు అప్పిలు చేసుకోవచ్చని ఇన్చార్జి ఎంపిడివో తెలిపారు. తన దృష్టికి వచ్చిన పెన్షన్లు కోల్పోయిన లబ్ధిదారులతో కలిసి టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు లాయర్ కృష్ణారెడ్డి ఇన్చార్జి ఎంపీడీవో కి అర్జీలు అందించారు. అప్లై చేసుకున్న పెన్షన్ కో ల్పోయిన లబ్ధిదారులకు మరోమారు సదరన్ క్యాంపు ద్వారా పరీక్షలు నిర్వహించి అర్హత ఉన్న వారికి సదరం సర్టిఫికెట్లు జారీ చేసి పింఛన్లు మరల పునరుద్ధరించబడతాయని అధికారులు తెలుపుతున్నారు.

సూర్య www.suryaa.com



# నిజమైన బెస్తలకి ఛైర్మెన్ పదవి ఇవ్వాలి

- బొమ్మనను బెస్త కార్పోరేషన్ ఛైర్మెన్ పదవి నుంచి తొలగించాలి
- ఏపీ బెస్త సంఘం జేఏసీ నాయకులు



మాట్లాడుతున్న రాజశేఖర్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నిజమైన బెస్తలకే బెస్త కార్పోరేషన్ ఛైర్మన్ పదవి కట్టబెట్టాలని, బొమ్మన శ్రీధర్‌ను బెస్త కార్పోరేషన్ ఛైర్మన్ పదవి నుంచి తొలగించాలని ఆంధ్రప్రదేశ్ బెస్త సంఘం జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని ఉదయానంద లాడ్జి సమావేశ హాల్‌లో బెస్త సంఘం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు సైకం రాజశేఖర్, జాతీయ మత్స్య కార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోస అప్పలరాజు, బెస్త కార్పోరేషన్ మాజీ డైరెక్టర్లు లక్ష్మి నారాయణ, చంద్రశేఖర్, రాయలసీమ జిల్లాల బెస్త సంఘం అధ్యక్షులు గగ్గెర వెంకటరమణ, నంద్యాల జిల్లా అధ్యక్షులు సుబ్బయ్య, అనంతపురం జిల్లా అధ్యక్షులు రమణ, డాక్టర్ శ్రీనివాసులు, సూర్య నారాయణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టీడీపీ, కూటమి ఎన్నికల్లో బెస్త సామాజిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని వారి గెలుపుకు కృషి చేశామని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బెస్తలకు అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. నకిలీ బెస్త సర్టిఫికేట్లతో ఎన్నికైన బొమ్మన శ్రీధర్‌ను వెంటనే తొలగించి బెస్త కులానికి న్యాయం చేయాలని అన్నారు. రాయలసీమ జిల్లాల్లో బెస్తలు అధికంగా ఉన్నారని, కానీ బెస్త కార్పోరేషన్ ఛైర్మన్ బొమ్మన శ్రీధర్‌కు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. బెస్తలకు న్యాయం జరగకుంటే రాష్ట్ర వ్యాప్తంగా బెస్తలను ఏకం చేసి విజయవాడలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బెస్త సామాజిక వర్గంలో 14 కులాలున్నాయని, అటువంటిది వారెవరికి పదవులు ఇవ్వకుండా నకిలీ సర్టిఫికేట్ తీసుకొని వచ్చిన బొమ్మనకు ఏలా కార్పోరేషన్ ఛైర్మన్ పదవి ఇస్తారని ప్రశ్నించారు. రాయలసీమ జిల్లాలకు చెందిన బెస్త సామాజిక వర్గానికి బెస్త కార్పోరేషన్ ఛైర్మన్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో అన్ని జిల్లాల్లో బెస్తలను ఏకం చేసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బెస్తల యొక్క స్తా_ చాటుతామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన బెస్త సంఘ ప్రతినిధులు, మత్స్యకార సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మెలుకువలు పాటిస్తేనే పంట దిగుబడులు



రైతులతో మాట్లాడుతున్న ఏఓ సరిత

**నందవరం, మేజర్‌న్యూస్ :** ఇటీవల కురిసి వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయని రైతులు సరైన సమయంలో మేలుకుని వ్యవసాయ పద్దతిలో మెలుకువలు పాటిస్తే పంటల దిగుబడులు పెంచుకోవడానికి వెసులుబాటు కలుగుతుందని మండల వ్యవసాయ అధికారిని సరిత సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ముగతి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో బాగంగా రైతలు వర్షాలకు తడిసి దెబ్బతిన్న పంటను పరిశీలించారు. ఈసందర్భంగా పంటలను కాపాడుకోవడానికి పొలాల్లో నీరు చనిల్వ ఉంచకుండా యూసుకుంటే పత్తిపంటలో పూత, పిందె, కాయలు దెబ్బతినకుండా కాపాడుకోవచ్చన్నారు. ఆకులు ఎర్రబడటంలాంటివి జరుతుంటాయని అందుకు పోటాషియం, యూరియా కలిపి పిచికారి చేపట్టాలన్నారు. వారం రోజుల వ్యవదిలో మార్చి, మార్చి ఇలాంటి చర్యలు తీసుకుంటే పంట ఉత్పత్తులు పెంచుకోవచ్చన్నారు. ఇలాంటి మెలుకువల కోసం ప్రభుత్వాలు పొలంపిలుస్తుంది లాంటి కార్యక్రమాలతో రైతుల సమస్యలకు పరిష్కారం అందేలా చేస్తుందన్నారు.

# బహుమతుల ప్రధానం

**- క్రికెట్ విజేతగా కందుకూరు జట్టు**



బహుమతులు ప్రధానం చేస్తున్న వైకాపా నాయకులు

కోసిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో కందుకూరు జట్టు మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు వైకాపా నాయకులు బెట్టన్నగౌడు, సర్పంచ్ తాయన్న బహుమతులను ప్రధానం చేశారు. శ్రావణమాసం సందర్భంగా ఉరుకుంద ఈరన్నస్వామి పల్లకోత్సవం సందర్భంగా క్రికెట్ పోటీలను నిర్వహించారు. మొదటి బహుమతి 20వేల రూపాయలు ఎమ్మెల్యే బాలనాగరెడ్డి, రెండవ బహుమతి వైకాపా జిల్లా కన్వీనర్ మురళీరెడ్డి, మండల కన్వీనర్ బెట్టన్నగౌడు 10వేల రూపాయలు అందజేశారు. అయితే ఫైనల్‌లో హోరాహోరీగా పోటీలు జరగడంతో కందుకూరు జట్టు విజయకేతనం ఎగురవేసింది. ఈసందర్భంగా బెట్టన్నగౌడు మాట్లాడుతూ గెలుపు ఓటములను సమానంగా క్రీడాకారులు తీసుకోవాలన్నారు. ప్రతి ఆటగాడు ఆటలో ఆటను కనబర్చి క్రీడాస్పూర్తితో మెలగాలని సూచించారు. ఈ పోటీలు ఎమ్మెల్యే బాలనాగరెడ్డి, ధరణీధర్‌రెడ్డి, మురళీరెడ్డి సహకారంతో చేపట్టామన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంపిటిసి మల్లయ్య, మాజీ ఎంపిటిసి రమేష, రామన్న, శివరాం పాల్గొన్నారు.

# చిన్న చెరువును తలపిస్తున్న ఎస్సీ కాలనీ రహదారి



**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మాయలూరు గ్రామంలో ఎస్సీ కాలనీకి వెళ్ళే రహదారిపై చిన్న పాటి వర్షానికే వర్షపునీరు అధికంగా నిలిచి చిన్న చెరువును తరలిపిస్తుండటంతో ఎస్సీ కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో దాదాపు 60 కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నారు. సిమెంట్ రోడ్డు నిర్మించినప్పటికీ వర్షపు నీరు వెళ్ళిపోయే మార్గం లేక నీరు రహదారిపై నిలిచిపోయి కాలనీ వాసులను ఇబ్బందులకు గురి చేస్తుంది. అంతేకాక రెండు, మూడు రోజులకు నీరు దుర్వాసన వెదజల్లుతూ దుర్గంధాన్ని కాలనీ వాసులకు పంచుతూ దోమలకు నిలయంగా పరిణమించింది. మండల అధికారులు స్పందించి వర్షపు నీరు నిలబడకుండా తగు చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం




కేక్ కట్ చేస్తున్న ఫోటోగ్రాఫర్లు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణంలోని ఫోటోగ్రాఫర్లు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మంగళవారం బిఎస్ఎన్ఎల్ ఆఫీసు వద్ద ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంను మండల ఫోటోగ్రఫీ అధ్యక్షులు రెహమాన్ అధ్యక్షతన సీనియర్ ఫోటోగ్రాఫర్లు, 20 మంది ఫోటోగ్రాఫర్లు పాల్గొని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామలింగం, రసూల్, లక్ష్మీనారాయణ, తిరుపాలు, చాంద్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సి ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మెన్‌గా ఆకెపోగు ప్రభాకర్ బాధ్యతలు



సిఎం చంద్రబాబుతో ఎస్‌సి ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రభాకర్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఎస్‌సి కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితుడైన ఆకెపోగు ప్రభాకర్ తనను ఈ పదవికి ఎంపిక చేసిందుకు సిఎం చంద్రబాబునాయుడును ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకెపోగు ప్రభాకర్ సిఎం చంద్రబాబునాయుడుకు శాలువా వేసి సత్కరించగా, చంద్రబాబు ఆయనను అభినందించారు. పార్టీ కోసం అంకిత భావంతో కృషి చేసిన ప్రతి ఒక్కరికి సమయానుకూలంగా గుర్తింపు, పదవులు తప్పక వస్తాయని చంద్రబాబునాయుడు పేర్కొన్నట్లు ప్రబాకర్ తెలిపారు. దళిత సమాజానికి న్యాయం చేసేవిధంగా తన బాధ్యతలు నిర్వర్తించాలని, ఆ వర్గ అభివృద్ధికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఎస్‌సి ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.

# సమస్యలను సమన్వయంతో పరిష్కరించండి - కమీషనర్



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలో పారిశుద్ధ్య పనులను సంబంధిత అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని నగరపాలక కమీషనర్ పి విశ్వనాథ్ ఆదేశించారు. మంగళవారం 37వ వార్డు శాంతినగర్ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులపై వర్షపునీరు నిలవకుండా ఆక్రమణలు తొలగించి కచ్చ కాలువ నిర్మించాలన్నారు. శాశ్వత పరిష్కారానికి రూ.50లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి సత్వరమే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే నందికోట్కూరు రహదారి విస్తరణకు సంబంధించి మార్కింగ్, బాధితులకు ఎండార్స్‌మెంట్ ప్రక్రియలను కమీషనర్ పరిశీలించారు. త్వరితగతిన ప్రక్రియ పూర్తి చేయాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ క్రిష్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు గరిష్టంగా మూడు సంచుల యూరియా విక్రయించాలి

**- సంయుక్త కలెక్టర్ డా.బి నవ్య**




**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రతి రైతు గరిష్టంగా మూడు సంచుల యూరియా మాత్రమే విక్రయించాలని సంయుక్త కలెక్టర్ డా.బి నవ్య అన్నారు. మంగళవారం కల్లూరు మండలంలోని మార్కాపురం, గోకులపాడు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలను, కర్నూలు మండలంలోని గార్గేయపురం రైతు సేవా కేంద్రం, వ్యవసాయ సహకార సంఘంలను ఆమె పరిశీలించారు. ఈ సందర్శనలో సంయుక్త కలెక్టర్ ఎరువుల నిల్వలు, రైతన్నలకు అందచేస్తున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడి సమతుల్యంగా ఎరువుల వినియోగం, నానో ఎరువుల ప్రయోజనాలు, నేల సారవంతం కాపాడుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ రైతులు నానో యూరియాతో ఫోలియర్ స్ప్రే చేయడానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ఇది సంప్రదాయ ఎరువుల కంటే ఎక్కువ ప్రయోజనకరమన్నారు. నానో యూరియా, నానో డిఏపి వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. ఈ పరిశీలనలో ఏడిఎ సాలు రెడ్డి, వ్యవసాయాధికారి విష్ణువర్ధన్ రెడ్డి, కర్నూలు ఎంఏఓ రూపస్ రోనాల్డ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు సరైన ప్రోత్సాహం అందించాలి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు సరైన ప్రోత్సాహం అందిస్తే పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారని సీఎస్‌బి ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ మల్లవరుపు బాలలత అన్నారు. నగరంలోని సిల్వర్ జూబ్లీ కళాశాలలో సోమవారం జరిగిన సివిల్స్ అవగాహన సదస్సులో బాలలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో యువతకు చాలా తెలివితేటలు ఉన్నాయని వారికి పోటీ పరీక్షల సన్నద్ధతకు కాస్త ప్రోత్సాహం అందిస్తే మంచి ఫలితాలు సాధిస్తారన్నారు. విద్యార్థులకు కాంపిటీటివ్ దృక్పథం, ఓరెంటేషన్ అందివ్వగలిగితే తెలుగు రాష్ట్రాల్లో గొప్ప ఐఏఎస్, ఐపిఎస్‌లు అవుతారన్నారు. ఈ అవగాహన సదస్సుల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై సలహాలు, సూచనలు తీసుకున్నారు. సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి, ప్రొఫెసర్ యల్ల కృష్ణ, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# రాహుల్‌గాంధీ పోరాటానికి మద్దత్తుగా కాగడాల ప్రదర్శన




కాగడాల ప్రదర్శన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** రాహుల్‌గాంధీ పోరాటానికి మద్దతుగా మంగళవారం నగరంలోని కాంగ్రెస్ నాయకులు స్థానిక పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు, జిలాని బాషలు మాట్లాడుతూ ఓట్లు దొంగలించి అధికారం దక్కించుకున్న వారికి పాలించే హక్కు లేదన్నారు. దేశంలో దొంగ ఓట్లతో అధికారంలోకి వచ్చిన పార్టీలకు భారత ఎన్నికల సంఘం సహకరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణలు చేసిన నేపథ్యంలో వాటిపైన విచారణ చేపట్టకుండా ఎన్నికల సంఘం బెదిరింపులకు దిగడం సమంజసం కాదన్నారు. త్వరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని అక్కడ జరిగిన ఓట్లు చోరీ గురించి రాహుల్‌గాంధీ ప్రశ్నిస్తే బిజెపి నేతలకు నిద్ర కరువైందన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదర రాధాకృష్ణ, నాయకులు సయ్యద్ ఖాద్రి పాషా, అనంతరత్నం మాదిగ, బతుకన్న, మహేంద్ర నాయుడు, లాజరస్, జి వెంకటస్వామి, షేక్ షబ్బీర్ బాషా, సయ్యద్ మునీర్ బాషా, షబానా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ పై విచారణ



హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న ఆర్డీఓ

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహంను మంగళవారం కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్ తనిఖీ చేశారు. విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడంతో విచారణ చేపట్టేందుకు ఆయన తహశీల్దార్ విద్యాసాగర్, ఎం ఈ ఓ-2 ఓంకార్ యాదవ్‌లతో కలిసి విచారణ చేపట్టారు. విద్యా ర్థుల ను విచారించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసు కున్నారు. తాగునీటి గదిని పరిశీలించి తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని హాస్టల్ అధికారిని ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనాలు అందించి రిజిస్టర్లను మెయింటెన్ చేయాలని వార్డెన్‌ను ఆదేశించారు. హాస్టల్‌లోని విద్యార్థులు అనారోగ్యానికి గురైనట్లు పత్రి కల్లో కథనాలు రావడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు హాస్టల్ తనిఖీ చేయడం జరిగిందని నివేదికలను ఉన్నతాధికారులకు పంపిస్తానని ఆర్డీఓ తెలిపారు.

## బనగానపల్లె పట్టణంలో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని పాతబస్టాండు సమీపంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మంగళవారంనాడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పరిశీలించారు. పాతబస్టాండులో నిర్మిస్తున్న డ్రైనేజి అభివృద్ధి పనులు రోడ్డుకు ఆనుకొని ఉన్న విద్యుత్ స్థంభాల వల్ల ట్రాఫిక్ సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని ఆయా స్థంభాలను ప్రక్కకు తరలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముస్లీం మైనార్టీ కోసం నిర్మించతలపెట్టిన షాదీఖాన భవన నిర్మాణ పనులను ప్రత్యేకంగా పరిశీలించారు. పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులను సాధ్యమైనంత వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆదేశించడం జరిగింది.



డ్రైనేజి పనులను పరిశీలిస్తున్న మంత్రి బి.సి

## ప్రజలకు సేవలు అందించండి

**– బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు**



**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** జిల్లాలో పది రోజులుగా వర్షాలు కురుస్తున్నాయని, ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు బీజేపీ కార్యకర్తలు సేవలు అందించాలని నంద్యాల బీజేపీ జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు పిలుపు నిచ్చారు. జిల్లా కార్యాలయంలో మంగళవారం జిల్లా కమిటీతో పాటు మండల అధ్యక్షులతో ఆయన సమావేశం నిర్వహించారు. అభిరుచి మధు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అధిక వర్షపాతం జిల్లాలో నమోదు అయిందని అన్నారు. ప్రధా నంగా వాగులు, నదులు, తీరాల వెంట ఉండే గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆయా గ్రామ, ప్రజలకు ఎద్దైనా అవసరం ఉన్నప్పుడు సేవలు అందించాలని కోరారు. అనంతరం బీజేపీ ఎస్సీ నాయకుడు బాలు తల్లి ఒక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆమెను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## చిన్నారిని కాపాడిన కానిస్టేబుల్‌కు ఘన సత్కారం



కానిస్టేబుల్‌ను సత్కరిస్తున్న ఎస్సై

**మహానంది, మేజర్ న్యూస్ :** మహానంది పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ చంద్రశేఖర్‌ను పోలీసు స్టేషన్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. మంగళవారం ఎస్సై రామ్మోహన్ రెడ్డి అధ్యక్షతన సిబ్బంది పాల్గొని ఘనంగా సత్కరించారు. రెండు రోజుల క్రితం మహానంది క్షేత్రానికి దైవ దర్శనం నిమిత్తం వచ్చిన భక్తులు కారులో చిన్నారిని ఉంచగా ఊపిరాడకపోవడం గమనించిన కానిస్టేబుల్ చంద్రశేఖర్ చాకచక్యంగా వ్యవహరించి ఆ చిన్నారిని కాపాడాడు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర హోం మంత్రి అనిత ట్విట్టర్ ద్వారా ఈ కానిస్టేబుల్‌ను అభినందించారు. విధుల పట్ల నిబద్ధతతో పని చేసిన చంద్రశేఖర్‌ను పోలీసు స్టేషన్ సిబ్బంది ఘనంగా సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం



పవిత్ర (ఫైల్ ఫోటో)

**సంజామలమేజర్,న్యూస్:** సంజామల మండలం ముదిగేడు గ్రామానికి చెందిన కుంటి గోపాల్ కుమార్తె అదృశ్యమైన ఘటన మంగళవారం చోటు చేసుకుం ది. ఎస్.ఐ సి. రమణయ్య తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన కుంటి గోపాల్ కుమార్తె కుంటి పవిత్ర మంగళవారం సాయంత్రం 6గంటల సమయ ంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో తల్లిదండ్రులు పలుచోట్ల విచారించినా ఆచూకి తెలియకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. తల్లి పిర్యాదుమ ఏరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ రమణయ్య తెలిపారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** కల్లూరు ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌కె బాష ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు కల్లూరులోని ఆదిత్య పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఏపిఎస్పీ 2వ బెటాలియన్ డిఎస్పీ మహబూబ్ బాష పాల్గొన్నారు. ముందుగా ఫోటోగ్రఫీ పితామహులలో ఒకరైన లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు నూతన టెక్నాలజీకి అనుగుణంగా మార్పులు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లకు అన్నివిధాల సహాయం చేయాలని కోరారు. కెవిఆర్ విద్యాసంస్థల అధినేత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఫోటో అంటే ఒక జ్ఞాపకం అని అలాంటి జ్ఞాపకాలను చిత్రీకరించే ఫోటోగ్రాఫర్లు ఎంతో గొప్పవారన్నారు. అపంతనం ఫోటోగ్రాఫర్లు, విలేకర్లను సన్మానించారు. ఎస్‌కె బాష 13సం॥ల నుంచి మానసిక వికలాంగులకు ప్రతి ఏడాది పించన్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నాగేశ్వరరెడ్డి మానసిక వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ బాష, వాసుదేవయ్య, శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, వంశీ, నాగేశ్వర రెడ్డి, తెదేపా నాయకుడు కేతూరి మధు, సీనియర్ ఫోటోగ్రాఫర్లు ఏసయ్య, రాము, వైవి రెడ్డి, మల్లికార్జున, విశ్వనాథ్, సుధాకర్, సుభాన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** మందుబాబులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ అన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ ఉత్తర్వుల మేరకు ట్రాఫిక్ సిబ్బంది ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి వారిని మంగళవారం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. కర్నూలు జెఎఫ్‌సిఎం కోర్టు వారు 16మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానా విధించినట్లు కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్ తెలిపారు.

## మాదకద్రవ్యాల పై అవగాహన సదస్సు



**కర్నూలు వైద్యం, మేజర్‌న్యూస్ :** కల్లూరు జడ్‌పి హైస్కూల్ నందు బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ డిసిపిఓ శారద మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 14సం॥ల నుండి 18సం॥లలోపు పిల్లలు మాదకద్రవ్యాలను వినియోగించడం ఆరోగ్యానికి హానికరం అన్నారు. శరీరంలోని ఆర్గాన్స్ ఉజ్వల భవిష్యత్తును కోల్పోతారని హెచ్చరించారు. మూత్రపిండాలు కాలేయం దెబ్బతిని క్యాన్సర్, టీవి వ్యాధుల బారిన పడి జీవితాన్ని కోల్పోతారన్నారు. దేశాన్ని మాదకద్రవ్యాల రహిత దేశముగా మార్చుకోవడమే మనందరి లక్ష్యమని తెలిపారు. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం నిషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. విద్యార్థులను చెడు తొందరగా ఆకర్షిస్తుందని దాని మాయలో పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం డిసి హుస్సేన్, ఉపాధ్యాయుడు ఎస్ కృష్ణ నాయక్, డిసిపియు సిబ్బంది సామాజిక కార్యకర్తలు నరసింహులు, నాగేశ్వరరావు, రంగమ్మ పాల్గొన్నారు.

## పింఛన్‌కు అనర్హులని నోటీసులు ఇవ్వడం సరైంది కాదు

**– నోటీసులు ఇచ్చిన దివ్యాంగులకు పింఛన్లను పునరుద్ధరించాలి**



సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందిస్తున్న నాగన్న

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మీరు వికలాంగులు పించన్లకు అనర్హులు అని నోటీలు ఇవ్వడం సరైంది కాదని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న అన్నారు. మంగళవారం ఎంపిడిఓ కార్యాలయం ముందు వికలాంగుల పించన్లను పునరుద్ధరించాలని నిరసన చేపట్టి సీనియర్ అసిస్టెంట్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ పంచాయతీ అధికారులు గత 20సం॥లుగా పించన్ వస్తున్న వికలాంగుల ఇంటి వద్దకు వెళ్లి నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం మారి డాక్టర్ మారితే వికలాంగ శాతం తగ్గుతుందా అని ప్రశ్నించారు. నోటీసులు ఇచ్చిన వారందరికి పించన్లు పునరుద్దరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ బాషా, మద్దిలేటి, నాగన్న, శకునాల కల్వ, కన్నమడకల వివిధ గ్రామాల వికలాంగులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

బుధవారం | 20 ఆగస్టు 2025

# బొందిమడుగులలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**-రైతుల వ్యవసాయ పద్ధతిలో పాటించాలి -వ్యవసాయ మండలధికారి.సురేష్ కుమార్ యాదవ్**




**తుగ్గలి,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బొందుమడుగుల గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ యాదవ్ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ అధిక వర్షాల నేపథ్యంలో రైతులకు పలు సూచనలు చేశారు. ప్రతి రైతు నానో యూరియా నానో డి ఏ పి వేయాలని,పంట పొలాల్లో నిలిచిన నీటిని బయటకు పంపిన తర్వాత.19:19:19, పొటాషియం వేసుకోవాలని. రైతులకు తగ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆర్ఎస్కె సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌పై చర్యలు తీసుకోండి..ఉపసర్పంచ్ నాయకంటి శ్వేత



వార్డు సభ్యుల పేర్లతో ఫోర్జరీ సంతకాలు చేసిన పేపర్‌ను చూపుతున్న ఉపసర్పంచ్ నాయకంటి శ్వేత

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్‌పై చర్యలు తీసుకోండని ఉప సర్పంచ్ నాయకంటి శ్వేత అన్నారు. వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీ నందు మంగళవారం ఉప సర్పంచ్ నాయకంటి శ్వేత పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్పంచ్ చేసే అవినీతికి అడ్డుఅదుపు లేకుండా పోతుందని, గ్రామ పంచాయితీ అభివృద్ధి కంటే సర్పంచ్ చేస్తున్న అవినీతి, అక్రమాలపైనే అధిక శ్రద్ధ చూపించడం సిగ్గుచేటన్నారు. అవినీతిలో భాగంగానే వార్డు సభ్యుల సంతకాలను ఫోర్జరీ చేయడం జరిగిందని, వార్డు సభ్యులు కాకుండా ఇతరులతో దొంగ సంతకాలు చేసి, తీర్మానాలు చేసి అడ్డగోలుగా పంచాయితీ నగదును స్వాహా చేసిన ఘనత సర్పంచ్‌కే దక్కిందన్నారు. తీర్మానాలు చేసే బుక్‌ను ట్యాపరింగ్ చేసి, పంచాయితీలో లక్షల నిధులు ఉన్నప్పటికీ ఎందుకు పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ఒకే నెలలో రూ.62లక్షలు డ్రా చేయడానికి గల కారణం ఇంతవరకు ఎవ్వరికీ చెప్పకపోవడం సర్పంచ్ అవినీతికి అద్దంపడుతుందన్నారు. కావున జిల్లా అధికారులు కాస్త వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీలో జరుగుతున్న అవినీతిపై ప్రత్యేక దృష్టి సారించి, పంచాయితీ అభివృద్ధికి కృషి చేయాలని ఉప సర్పంచ్ నాయకంటి శ్వేత కోరారు.

# సబ్ జైలును తనిఖీ చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఉపకార గారాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కారాగారంలోని ముద్దాయిలతో మాట్లాడారు. జైలులోని సౌకర్యాలు, భోజన వసతి వైద్యసదుపాయాలు గురించి అడిగి తెలుసుకొన్నారు. కారాగారంలో ఎక్కువ రోజులుగా ఎంతమంది ముద్దాయిలు ఉన్నారని తెలుసుకున్నారు. ఎవరికైనా న్యాయవాది లేకపోయినట్టైతే' న్యాయ సేవా సంఘాల ద్వారా ఉచిత సహాయం పొందవచ్చునన్నారు. భోజనశాలను తనిఖీ చేసి ఆహార పదార్థాలను రుచి చూశారు. న్యాయవాదిని నియమించు కోలేని ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగాన్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరిండెండెం ట్ సెల్వంత్, వైద్యాధికారి నాగమస్తాన్, ప్యానల్ లాయర్ షాహినా బేగం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



దుకాణంలో ఉన్న మందులను తనిఖీ చేస్తున్న సబ్ కలెక్టర్

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఎమ్మిగనూరు పట్టణంలోని పంచముఖి అలాగే ఇతర ఎరువుల దుకాణాలను సబ్ కలెక్టర్ మౌర్య భారద్వాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల దుకాణాల్లో అనుమతులు లేని మందులను అమ్ముతున్నారని ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. అనధికారికంగా అమ్ముతున్న మందులను సిజ్ చేసి 6ఏ కేసును నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో స్థానిక వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి బి.సికి కృతజ్ఞతలు తెలిపిన భానుముక్కల సొసైటీ ఛైర్మెన్

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణంలోని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు మౌళిక సదుపాయాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డికి భానుముక్కల వ్యవసాయ సొసైటీ కమిటీ ఛైర్మెన్ అత్తార్ కలాం ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేసి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ సొసైటీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేసి సొసైటీ అభివృద్ధికి పాటుపడాలని మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సూచించారు.



# అన్నదాత సుఖీభవ పథకంకు నేడుచివరి అవకాశం



**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలోని రైతులకు నేడు చివరి అవకాశామని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి జి. మల్లేష్ కుమార్ సూచించారు.మంగళవారం ఏఓ మండల రైతు సేవకేంద్రంలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ రైతు సోదరులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అందిస్తున్న పెట్టుబడి సాయం అర్హులైన రైతుల ఖాతాలో జామచేసింది.కొన్ని కారణాల వల్ల కొంతమంది రైతులకు డబ్బులు జమ కాలేదు అటువంటి రైతులకు ప్రభుత్వం మరొక్కసారి అవకాశం కల్పించి ఎవరికైతో అర్హత ఉండి డబ్బులు జామకాలేదో వారు వారు నేడు వారి గ్రామ రైతు సేవ కేంద్రంలో వ్యవసాయ ఇంచార్జులను కలసి ఫిర్యాదు చేయవచ్చని నేడు చివరి అవకాశామని ఈ అవకాశాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని ఏఓ మల్లేష్ కుమార్ పేర్కొన్నారు.అలాగే ఎడతెరిపిలేని వర్షాలకు రైతులు పంటలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, అలాగే దెబ్బతిన్నపత్తిపంటకు 30కేజీల యూరియా 15కేజీల మ్యారీష్ పోటాష్ ను అదనంగా వాడుకోవాలని ఏఓ మల్లేష్ కుమార్ సూచించారు.వ్యవసాయ సిబ్బంది హిమబిందు, వీహెచ్ఏ అంజలి, ఎంపిఈఓ వెంకటేశ్వర్లు తదితర రైతు సోదరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రజలు పోలీసులకు సహకరించాలి

**ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను ధరించాలి.. డీఎస్పీ ప్రమోద్**



**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ డీజీపీ శ్వరీష్ గుప్తా ఆదేశాల మేరకు మరియు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సూచనలతో వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూహెల్మెట్‌ను ధరించాలని ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ అన్నారు. మంగళవారం ఆళ్లగడ్డ పట్టణం లోనీ నాలుగు రోడ్ల కూడలిలో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్పీ ప్రమోద్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలలో ఒకరు ఇద్దరు ప్రాణాలు కోల్పోవడం కాదని వారి వెనుక వారి కుటుంబం ఉంటుందని ఆలోచించి వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ను ధరించాలని ఆయన అన్నారు. అలాగే హెల్మెట్ ధరించని వాళ్లకు వాహనదారుల చేతనే హెల్మెట్ కొనిపించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్, ఆళ్లగడ్డ పట్టణ ఎస్సై జయప్ప , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో ఎగిసిపడిన మంటలు..

**- తృటిలో తప్పిన ప్రమాదం**

**- డ్రైవర్ చాకచక్యంతో తప్పిన ప్రమాదం**

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన గోనెగండ్ల బస్టాండ్‌లో ఎస్సీ కాలనీ సమీపంలో మంగళవారం ఉదయం ఆదోని డిపోకు చెందిన సింగిల్ స్టాఫ్ బస్సులో ప్రమాదవశాత్తు బ్యానెట్ నుంచి మంటలు ఎగిసి పడ్డాయి. దీంతో ప్రయాణికులు భయాందోళలనకు గురయ్యారు. దీన్ని గుర్తించిన డ్రైవర్ తిప్పన్న చాకచక్యంగా బస్సును నిలిపివేసి ప్రమాదం నుంచి తప్పించాడు. మంగళవారం ఉదయం ఆదోని డిపోకు చెందిన సింగిల్ స్టాఫ్ (ఏపీ 39 యూ ఎల్ 1059) బస్సు కర్నూలు భయలు దేరింది. ఎమ్మిగనూరులో మరికొంత మంది ప్రయాణికులను ఎక్కిం చుకొంది. బస్సులో మొత్తం 50 మంది ప్రయాణికులు ఉన్నారు. సింగిల్ స్టాఫ్ కావడం కండెక్టర్ లేక పోవండతో బస్సలో డ్రైవర్ తిప్పన్న మాత్రమే ఉన్నారు. ఉదయం 9.20 నివిషాలకు గోనెగండ్ల



బస్సు నుంచి వస్తున్న పొగలు

గ్రామశివార్లులోకి చేరుకోగానే ప్రమాదవశాత్తు డ్రైవర్ దగ్గర ఉన్న బ్యానెట్ నుంచి మంటలు ఎగిసి పడ్డాయి. దీన్ని గుర్తుంచిన డ్రైవర్ తిప్పన్న చాకచక్యంగా బస్సును నిలిపివేసి ప్రయాణికలును బస్సు నుంచి దింపి వేశాడు. ఈ సంఘటన అంతా నిమిషాల్లో జరిగిపోయింది. క్షణంక్షణం మంటలు ఎగిసి పడటం ఎక్కువయ్యాయి. అయితే ప్రయాణికులు బస్సు దిగి కేకలు వేస్తు పరుగులు తీశారు. అక్కడే ఉన్న గోనెగండ్ల ఎస్సీ కాలనీ వాసులు బస్సులో వస్తున్న మంటలను గుర్తించి సంఘటనా స్థలం వద్దకు చేరుకొని మంటలను ఆర్పేందుకు తీవ్ర ప్రయత్నలు చేశారు. అయినప్పటికి మంట, పొగతో ఆ ప్రాంతం అంతా కుమ్మకుపోయింది. చివరకు మంటలు అదుపులోకి వచ్చాయి.



పూర్తిగా కాలిపోయిన బ్యానెట్

బస్సులోని బ్యానెట్ లోని మంటలను అర్పివేశాక మంటలు హరి అదుపులోకి వచ్చాయి.ఈ సంఘటనలో ఎవ్వరి ఎలాంటి ప్రమాదం జరగక పోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనాసలం చేరుకొని పరిస్థితిని సమీకించారు.

# గోనెగండ్ల దగ్గర అంబులెన్స్, లారీ,ఢీ

**- అంబులెన్స్ డ్రైవర్ మృతి**





ప్రమాదస్థలంలో విచారణ చేస్తున్న పోలీసులు, మృతి చెందిన ఖతాల్ షేక్ హుసేన్

**గోనెగండ్ల,మేజర్ న్యూస్:** గోనెగండ్ల గ్రామ శివార్లలో మంగళవారం ఉదయం జరిగిన లారీ, అంబులెన్స్ ఢీకొన్న ప్రమాదంలో అంబులెన్స్ డ్రైవర్ ఎమ్మిగనూరు కు చెందిన ఖతాల్ షేక్ హుసేన్ (31) మృతి చెందినట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు ఎమ్మిగనూరు చెందిన ఖతాల్ షేక్ హుసేన్ కు భార్య హసీనా, తల్లిదండ్రులు ఉన్నారు. గత 11 ఏళ్లుగా డ్రైవర్ పనిచేస్తు జీవనం సాగించేవారు. గత కొన్ని నెలలుగా తాను స్వంతంగా అంబులెన్స్‌ను కొని దానికి తానే డ్రైవర్గా ఉన్నాడు. ఎమ్మిగనూరులోని ప్రవేట్ ఆసుపత్రులనుంచి రోగులును రోజు కర్నూ లు అసుపత్రికి తరలించే వాడు. అందులో బాగంగా మంగళవారం తెల్లవారుజామున మెడికవర్ ఆసుపత్రి నుంచి రోగిని కర్నూ లు ఆసుపత్రికి తీసుకువెళ్లాడు. అక్కడ రోగి ని చేర్చి తిరిగి ఎమ్మిగనూరుకు తెల్లవారు జామున భయలు దేరాడు. ఉదయం 7 గంటల సమయంలో గోనెగండ్ల దగ్గర ఉన్న భారత్ గ్యాస్ గోడౌన్ దగ్గరకు రాగానే ఎదు రుగా మహరాష్ట్ర నుంచి ఉల్లి గడ్డల లోడ్తో కర్నూలుకువెలుతున్న లారీ(ఎంహెచ్ డీక్యూ 9693) ఎదురుగా వస్తున్న అంబులెన్స్(ఏపీ 21టీజెడ్6342)ను వేగంగా వచ్చి డీకొన్న ది.ఈ సంఘటనలో అంబులెన్స్ నుజ్జునుజ్జు అయింది. దీంతో అంబులెన్స్లో ఉన్న డ్రైవర్ ఖతాల్ షేక్ హుసేన్ కు తీవ్రగాయాల య్యాయి.సృహకోల్పోయాడు. ప్రమాదసంఘటనను తెలుసుకున్న లారీ డ్రైవర్ అక్కడ నుంచి పారిపోయాడు. జరిగిన సంఘటన ను చూసిన పరిసర ప్రాంతాల వారు గాయాలపాలైన అంబ ఎలెన్స్ డ్రైవర్ను చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యంలో ఎమ్మిగనూరుకు వెలుతూ డ్రైవర్ బతాల్ షేక్ హుసేన్ మృతి చెందినట్లు పోలీస లు తెలిపారు. లారీ డ్రైవర్ పరారీలో ఉండటంతో ఉల్లి గడ్డ ల లోడ్ లారీని పోలీస్ స్టేషన్ దగ్గర తరలించారు. మృతుని బందువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

డియస్సీ
గ్రూప్-1, గ్రూప్-2
జె.ఎల్.,

# జాగ్రఫీ



**1. విషవత్తులు అనగా**
1. మార్చి 21న, సెప్టెంబరు 23న ప్రపంచమంతా పగలు, రాత్రి సమానంగా ఉండుట.
2. జూన్ 21న సూర్యుడు కర్కటరేఖపై నిటారుగా పడుట.
3. డిసెంబర్ 22న, సూర్యుడు మకరరేఖపై నిటారుగా పడుట.
4. జూన్ 21న, డిసెంబరు 22న పగలు, రాత్రులు సమానంగా ఉండుట.

**2. భూభ్రమణ దశ**
1. తూర్పు నుండి పడమరకి
2. పడమర నుండి తూర్పుకు
3. ఉత్తరం నుండి దక్షిణంకి
4. దక్షిణం నుండి ఉత్తరంకి

**3. భూ పరిభ్రమణానికి పట్టు సమయం**
1. 365 రోజులు 2. 366 రోజులు
3. 365 రోజుల 5.56 గంటలు
4. 366 రోజుల 5.56 గంటలు

**4. అక్ష ధృవత్వం అనగా**
1. రాత్రి వేళల్లో దక్షిణాన ధృవనక్షత్రాన్ని చూడటం
2. భూమి అక్షం ఎల్లపుడు ఒకే వైపుకు ఉండకపోవటం
3. భూమి అక్షం అప్పుడప్పుడు ధృవనక్షత్రం వైపు ఉండటం.
4. భూమి అక్షం ఎల్లపుడు ధృవనక్షత్రాన్ని చూపించడం.

**5. క్రింది వాటిని పరిశీలింపుము.**
ప్రతిపాదన (ఎ) - సూర్యుడు తూర్పున ఉదయించి పశ్చిమాన అస్తమిస్తున్నాడు.
కారణం (ఆర్) - భూమి పడమర నుండి తూర్పుకి భ్రమణం చెందుతుండడం వలన.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**6. క్రింది వాటిని జతపరచుము.**

| రోజు | సూర్యుని కిరణాలు ప్రసరించే అక్షాంశం |
|---|---|
| 1. మార్చి 21 | ఎ. $0^0$ అక్షాంశం |
| 2. జూన్ 21 | బి. భూమధ్యరేఖ |
| 3. సెప్టెంబరు 23 | సి. మకరరేఖ |
| 4. డిసెంబరు 22 | డి. కర్కటరేఖ |

1. 1-ఎ,2-బి,3-సి,4-డి
2. 1-బి,2-డి,3-ఎ,4-సి
3. 1-డి,2-సి,3-బి,4-ఎ
4. 1-సి,2-బి,3-ఎ,4-డి

**7. క్రింది ఏ పరిస్థితులు ధృవ ప్రాంతాల్లో కనిపిస్తాయి?**
ఎ. పగలు ఉన్న సమయంలో సూర్యుని కిరణాలు నిటారుగా పడతాయి.
బి. ధృవ ప్రాంతం సూర్యోదయం అయ్యే ప్రదేశానికి కొంచెం ఎత్తులో ఉంటుంది.
సి. ఆర్కిటిక్ సముద్రం సంవత్సరం పొడవునా గడ్డకట్టుకుపోయేంత చలి పరిస్థితులు ఉంటాయి.
1. ఎ మాత్రమే 2. ఎ మరియు సి
3. బి మరియు సి 4. ఎ,బి మరియు సి

**8. సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతూ అక్షం వంగి లేదనుకుంటే క్రింది ఏ పరిస్థితి ఏర్పడి ఉండేది?**
1. ఇప్పుడు ఉన్న పరిస్థితులే ఉండావి.
2. ధృవాలకు ఎక్కువ వేడి లభించేది.
3. చంద్రుడిపై ఉన్న పరిస్థితులు భూమిపై ఉండేవి
4. ఉత్తర, దక్షిణార్థ గోళాలకు ఒకే మోతాదులో వేడి లభించేది.

## Earth Movements and Seasons
## భూ చలనాలు-ఋతువులు







## భూ చలనాలు - ఋతువులు

**9. క్రింది అంశాల వాస్తవికతను గుర్తించుము.**
ప్రతిపాదన (ఎ) - ధృవప్రాంతంలో వేసవికాలం (పగలు) ఉన్న 6 నెలల కాలంలో కూడా అంతగా వేడెక్కదు.
కారణం (ఆర్) - సూర్యోదయం అయ్యే ప్రదేశానికి (క్షితిజ రేఖ లేదా దిగ్మండలం) కొంచెం ఎత్తులో ధృవప్రాంతం ఉంటుంది.
1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) తప్పు కాని (ఆర్) నిజం
4. (ఎ) నిజం కాని (ఆర్) తప్పు.

**10. అర్ధరాత్రి సూర్యుడు ఉదయించే దేశం**
1. జపాన్ 2. ఇంగ్లాండ్
3. నార్వే 4. థాయ్‌లాండ్

**11. క్రింది వాక్యాలను పరిశీలించి వాటిలో సరైన అంశాలను గుర్తించుము.**
ఎ. భారతదేశంలో దక్షిణాన తమిళనాడు, కేరళ, అండమాన్‌లలో చలికాలంలో చాలా చల్లగా ఉండదు.
బి. ఈశాన్య రాష్ట్రాలలో వేసవికాలంలో చాలా వేడిమి ఉండదు.
సి. ఉత్తర భారతదేశంలో ఎక్కువభాగం ఈ మూడు కాలాల్లో వెచ్చని వేసవికాలాలు, చల్లటి శీతాకాలాలు మరియు వర్షపు ఋతుపవనాలు ఉండవు.
1. ఎ మాత్రమే 2. ఎ మరియు బి
3. బి మాత్రమే 4. ఎ,బి మరియు సి

**12. క్రింది వాటిలో సరిగ్గా జత చేసిన దానిని గుర్తించుము.**
ఎ. భూమధ్యరేఖకు పూర్తిగా ఉత్తరాన ఉన్న ఖండం ఐరోపా
బి. భూమధ్యరేఖకు పూర్తిగా దక్షిణాన ఉన్న ఖండం ఆస్ట్రేలియా
సి. భూమధ్యరేఖకు ఉత్తరాన, దక్షిణాన విస్తరించిన ఖండం ఉత్తర అమెరికా
1. ఎ మరియు బి 2. బి మరియు సి 3. ఎ మరియు సి 4. ఎ,బి మరియు సి

**13. క్రింది వాటిలో ఏది కాలాల క్రమాన్ని ప్రభావితం చేయని అంశం?**
ఎ. భూమి బంతిలాగా గోళాకారంలో ఉండటం, దాని ఉపరితలం ఒంపు తిరిగి ఉండటం
బి. భూమి భ్రమణం చెందటం.
సి. భూమి చుట్టూ చంద్రుడు నెలకు ఒకసారి తిరగటం.
డి. సూర్యుడి చుట్టూ భూమి తిరిగే తలంతో పోలిస్తే తన చుట్టూ తాను తిరిగే అక్షం ఒంపు కలిగి ఉండటం.
ఇ. భూమి పరిభ్రమణం
1. ఎ మరియు బి 2. బి మరియు ఇ
3. సి మాత్రమే 4. డి మాత్రమే

**14. క్రింది అంశాల వాస్తవికతను గుర్తించుము.**
ఎ. సూర్యుడి చుట్టూ భూమి తిరుగుతున్నపుడు సంవత్సరమంతా దాని అక్షం ఒకే వైపుకు వంగి ఉండదు.
బి. అది ధృవనక్షత్రం వైపు చూపిస్తూ ఉండుటను 'అక్ష ధృవత్వం' అంటారు.
సి. రాత్రివేళ్ళల్లో ఉత్తరాన ధృవనక్షత్రం కనిపిస్తుంది.
1. ఎ & బి నిజం, సి తప్పు
2. ఎ,బి & సి నిజం
3. ఎ నిజం, బి & సి తప్పు
4. ఎ తప్పు బి మరియు సి నిజం

**15. క్రింది వానిలో సరిగ్గా జత చేసిన దానిని గుర్తించుము.**
ఎ. కర్కటరేఖ నుండి మకరరేఖకు మధ్య ఉన్న ప్రాంతం : ఉష్ణ మండలం.
బి. ఉష్ణమండలం - ధృవమండలం మధ్య ఉన్న ప్రాంతం : అతిశీతల మండలం.
సమ శీతోష్ణమండలం నుండి ధృవాల బిందువుల వరకు : శీతల మండలం.
1. ఎ మరియు సి 2. ఎ మరియు బి
3. బి మరియు సి 4. ఎ,బి మరియు సి

**16. భూమిపై కాలాల క్రమాన్ని ప్రభావితం చేయని అంశం?**
1. భూ భ్రమణం
2. భూమి అక్షం ఒంపు కలిగి ఉండటం
3. భూ పరిభ్రమణం
4. ఖండాలు, మహాసముద్రాల విస్తరణ

**17. భూమి అక్షం**
1. 66 $^1/_2{}^0$ వంగి ఉంది
2. $23^1/_2{}^0$ వంగి ఉంది
3. $90^0$ కోణంలో కక్ష్య తలంపై ఉంటుంది.
4. వంగి ఉండి, సంవత్సరమంతా ఒకే వైపుకు ఉండదు.

**18. క్రింది వాటిలో సరిగ్గా జతపరచిన వాటిని గుర్తించుము.**
ఎ. కర్కటరేఖపై నిటారుగా సూర్యకిరణాలు పడే నెల జూన్
బి. మకరరేఖపై నిటారుగా సూర్యకిరణాలు పడే నెల డిసెంబరు.
సి. భూమధ్య రేఖపై నిటారుగా సూర్యకిరణాలు పడే నెలలు జనవరి, అక్టోబరు.
1. ఎ మరియు సి 2. బి మాత్రమే
3. ఎ మరియు బి 4. సి మాత్రమే

**19. పగలు-రాత్రులు సంభవించడం, స్థానిక ఉష్ణోగ్రతలు గాలులు కదలికలకు కారణం క్రింది వాటిలో ఏది?**
1. భూ భ్రమణం 2. భూ పరిభ్రమణం
3. చంద్రుడు భూమి చుట్టూ తిరగడం
4. భూమి తన చుట్టూ తాను తిరుగుతూ భూమి చుట్టూ తిరగడం.

**20. సూర్యుడు ప్రకాశవంతంగా చేసే భూమి యొక్క గోళాకారపు అంచును ఏమంటారు?**
1. ప్రకాశ అంచు 2. ప్రకాశ భూమి
3. ప్రకాశ అర్ధవృత్తం 4. ప్రకాశ వృత్తం.

**జవాబులు :** 1)1, 2)2, 3)3, 4)4, 5)1, 6)2, 7)3, 8)4, 9)1, 10)3, 11)2, 12)1, 13)3, 14)4, 15)1, 16)4, 17)2, 18)3, 19)1, 20)4



పొదం సుధాకర్
ఫ్యాకల్టీ
9849972622

**రచనలకు ఆహ్వానం**
పోటీ పరీక్షలకు అత్యుత్తమ మెటీరియల్, గైడెన్స్ అందిస్తూ 'ప్రజ్ఞ' విద్యార్థుల మన్ననలందుకుంది. 'ప్రజ్ఞ'ను మరింత ఉపయోగకరంగా తీర్చి దిద్దేందుకు అధ్యాపకులు, ఔత్సాహికుల నుంచి రచనలను (మెటీరియల్) ఆహ్వానిస్తున్నాం. ఏపీపీఎస్సీ, టీజీపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఎస్ఎస్సి, బ్యాంక్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షల మెటీరియల్‌ను సులభరీతిలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా రాయగల అధ్యాపకులు మెటీరియల్‌ను 'ప్రజ్ఞ' ఇమెయిల్ (suryaapragna71@gmail.com)కు లేదా 7288890072 వాట్సప్ నెంబరుకు పంపవచ్చు. రచనతో పాటు ఫోటో, ఫోన్ నెంబర్, అడ్రస్ తదితర వివరాలను జత చేయాలి.

సూర్య
www.suryaa.com
బుధవారం | 20 ఆగస్టు 2025

# స్వర్ణ రథం పై శ్రీశైల మల్లన్న విహారం



- ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆది దంపతులకు ప్రత్యేక పూజలు
- వర్ష సూచన కారణంగా గంగాధర మండపం చుట్టూ రథోత్సవ కార్యక్రమం
- ఆకట్టుకున్న కళా బృందాల కోలాటం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీశైల శ్రీభ్రమ రాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లు స్వర్ణరథంపై పూజలందుకున్నారు. ఆరుద్రోత్సవంలో భాగంగా మంగళవారం వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం,విశేష పూజలను శాస్త్రోక్తంగా జరిపించారు.ముందుగా అర్చక స్వాములు లోక కల్యాణాని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామి, అమ్మవార్లకు విశేష పూజలు జరిపించారు.వర్ష సూచన కారణంగా స్వర్ణ రథోత్సవాన్ని కార్యక్రమాన్ని గంగాధర మండపం చుట్టూ నిర్వహించారు.కాగా సంప్రదాయ కళల పరి రక్షణలో భాగంగా రథోత్సవం వద్ద పలు కళా బృందాల కోలాటం,డోలు వాయిద్యం మొదలైన జానపద కళా రూపాలు భక్తులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఈవో ఎం.శ్రీని వాసరావు,ఏఈఓ హరిదాస్,అర్చక స్వాములు, వేదపండితులు, పలు విభాగాల అధికారులు,పర్యవేక్షకులు, తదితరసిబ్బంది,శివసేవకులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఏర్పాట్లు పై ఎమ్మెల్యే బీవీ సమీక్షా

## పాల్గొన్న వినాయక మండలి కమిటీ సభ్యులు, అధికారులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** వినాయక చవితి వేడుకలు సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వర రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వినాయక మండలి కమిటీ పెద్దలు, రెవిన్యూ, మున్సిపల్, పోలీస్, అగ్నిమాపక శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రతి పండుగ సోదర భావంతో జరుపుకునే విధంగా అందరూ ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పండుగను జరుపుకోవాలని సూచించారు. మూడు రోజుల పాటు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా పండుగ జరుపుకోవాలని తెలిపారు. వీలైనంతవరకు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయాలని, ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలన్నారు. మూడవరోజు నిమజ్జనం సందర్భంగా ఎల్ఎల్సీ కాలువ వద్ద అన్ని ఏర్పాటు చేస్తున్నామని, గజ ఈతగాళ్లను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి వినాయక మండపం వద్ద పరిశుభ్రత పాటు నిబంధన పాటించాలన్నారు. ఎవరైనా గాని మద్యం సేవించి గొడవలు సృష్టిస్తే మాత్రం వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. అ బాధ్యత వినాయక మండప కమిటీ సభ్యులు చూసుకోవాల్సిన అవసరం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బివి

ఉందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, పట్టణ, గ్రామీణ సీఐలు వి. శ్రీనివాసులు, మధుసూదన్ రావు, డిప్యూటీ తహసీల్దార్ వలి భాష, వినాయక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**నిమజ్జనం రూట్ మ్యాప్ పరిశీలించిన ఎమ్మెల్యే :** వినాయక నిమజ్జనంకు సంబంధించిన రూట్ మ్యాప్ ను ఎమ్మెల్యే బీవీ పరిశీలించారు. సొగనూరు రోడ్డు, ట్యాంక్ బండ్ రోడ్డు, సోమప్ప సర్కిల్, శివ సర్కిల్ ప్రధాన రహదారులను, అలాగే ఎల్ ఎల్ సీ కాలువ ను ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నదీ వద్ద స్నానాలకు వెళ్లరాదు

## - మఠం పీఠాధిపతి



నదీతీర ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మఠం పీఠాధిపతి

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** మంత్రాలయంకు వచ్చే భక్తులు తుంగభద్ర నదీ వద్ద స్నానాలకు వెళ్లరాదని మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు పేర్కొన్నారు. మంగళవారం మఠం పీఠాధిపతి మాట్లాడుతూ, గత 15రోజులుగా భారీగా వర్షాలు ఎడతెరిపి లేకుండా కురవడంతో తుంగభద్ర నదీ ఉధృతంగా ప్రవహిస్తుండడంతో, నదీతీర ప్రాంతాన్ని శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి, సిఐ రామానుజులు, ఎస్.ఐ శివాంజులుతో కలిసి పరిశీలించారు. నదీ ఉధృతంగా ప్రవహిస్తుంది. కాబట్టి భక్తులు ఎవరు కూడ నదీలో స్నానం చేయడానికి వెళ్లకూడదని తెలిపారు. భక్తులు స్నానాల కోసం ఏర్పాటు చేసిన షవర్ల దగ్గరే స్నానాలు ఆచరించాలన్నారు. అనంతరం సిఐ మాట్లాడుతూ, నదీ తీర ప్రాంతాలు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తుంగభద్ర నదీ డ్యామ్ నుంచి దిగువకు లక్ష నుంచి లక్షన్నర క్యూసెక్కుల మేర నీటిని విడుదల చేశారన్నారు. పశువుల కాపర్లు, చేపలు పట్టే వారు నదీలోకి వెళ్లరాదన్నారు. గ్రామ శివారులో ఉన్న వాగులు వంకలు ప్రవహించే సమయంలో వాగు దాటేందుకు ప్రయత్నం చేయకూడదన్నారు.

# మంత్రి బి.సిని మర్యాదపూర్వకంగా కలిసిన బనగానపల్లె ఎస్.ఐ



**బనగానపల్లెమేజర్,న్యూస్:** బనగానపల్లె పట్టణంలోని రాష్ట్ర రోడ్ల భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మంగళవారం నాడు బనగానపల్లె పట్టణ నూతన ఎస్.ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఐ టి. కల్పన మంత్రిని కలిసి వారికి మొక్కకు అందజేశారు. బనగానపల్లె పట్టణంలో ప్రశాంత వాతావరణానికి విఘాతం కలగకుండా శాంతి భద్రతల పరిరక్షణకు , ప్రజా రక్షణకు కృషి చేయాలని మంత్రి బి.సి సూచించారు.

# స్వయం సహాయక సంఘాల మహిళలకు జీవనోపాధి కల్పించాలి



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా వివిధ శాఖల సమన్వయంతో జీవనోపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో స్వయం సహాయక సంఘాల స్థిరమైన జీవనోపాధి కోసం వార్షిక రుణ జీవనోపాధి కార్యచరణ ప్రణాళిక అమలుపై జిల్లాస్థాయి కన్వర్జెన్స్ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు జీవనోపాధి కల్పించి వారి ఆదాయాన్ని పెంచడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఇందుకోసం జిల్లావ్యాప్తంగా మహిళల అవసరాలను గుర్తించి వార్షిక కార్యచరణ ప్రణాళిక రూపొందించి ఆయా శాఖల ద్వారా రుణ సదుపాయాలను అందించాలని సూచించారు. అలాగే పశు సంవర్ధక శాఖ కింద 1000మంది సభ్యులు గొర్రెలు, మేకలు కోరగా, 13,500మంది పాలిచ్చే ఆవులు కావాలని అడుగుతున్నారని వీరిని జాయింట్ లయబిలిటీ గ్రూపులుగా ఏర్పాటు చేసి నేషనల్ లైవ్ స్టాక్ పథక కింద రుణాలు మంజూరు చేయాలని సూచించారు. అర్హుల జాబితాను బ్యాంకులకు పంపించాల్సిందిగా డిఆర్‌డిఏ పిడికి సూచించారు. నాబార్డ్ కింద ఉన్న పథకాలలో కూడా లబ్ధిదారులను చేర్చాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి రమణారెడ్డి, ఎల్డిఎం రామచంద్రరావు, జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మి, నాబార్డ్ ఏజీఎం సుబ్బారెడ్డి, జిల్లా మత్స్య శాఖ అధికారి రంగనాథ్, ఉద్యానవన శాఖ అధికారి రామాంజనేయులు, పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, ఏపిఎంఐపి పిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 13మంది సిఐలకు బదిలీ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** సాధారణ బదిలీల్లో భాగంగా మంగళవారం కర్నూలు రేంజ్‌లోని జోన్-4లో ఉన్న 13మంది సిఐలను డిఐజి కోయ ప్రవీణ్ బదిలీ చేశారు. కర్నూలు డిటిసిలో పనిచేస్తున్న ఎం రామయ్యనాయుడు ఉమెన్ పిసి-2 కర్నూలుకు, ఉమెన్ పిఎస్-2లో పనిచేస్తున్న అబ్దుల్ గౌస్‌ను డిటిసి కర్నూలుకు, సిసిఎస్-1 కర్నూలులో పనిచేస్తున్న నాగశేఖర్‌ను డిప్యుటేషన్‌పై ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌కు, డిసిఆర్‌బి నంద్యాలలో పనిచేస్తున్న పూల రామకృష్ణను సిసిఎస్-1కు, నంద్యాల విఆర్‌లో ఉన్న జి జీవన్ గంగాధర్ బాబును డిసిఆర్‌బి నంద్యాలకు, ప్రొద్దుటూరు త్రీ టౌన్‌లో పనిచేస్తున్న ఏ గోవిందురెడ్డి విఆర్ కడపకు, ఎస్‌సి, ఎస్‌టి సెల్ కడపలో పనిచేస్తున్న వి వేణుగోపాల్ ప్రొద్దుటూరు త్రీటౌన్‌కు, పి పురుషోత్తం రాజును ఎస్‌బి-1 కడప నుండి ఎస్‌సి సెటి సెల్ కడపకు, ఎస్‌బి-2 కడపలో పనిచేస్తున్న డి భాస్కర్ రెడ్డిని ఎస్‌బి-1 కడపకు, సికె దిన్నెలో పనిచేస్తున్న డి శివశంకర్ నాయక్‌ను ఎస్‌బి-2 కడపకు బద్వేల్ రూరల్‌లో పనిచేస్తున్న ఎం నాగభూషణ్‌ను సికె దిన్నెకు, విఆర్ కడప నుండి ఎన్ క్రిష్ణయ్యను బద్వేల్ రూరల్ సర్కిల్‌కు, విఆర్ కడపలో ఉన్న జి సుబ్బారావును కడప టుటౌన్‌కు బదిలీ చేశారు. బదిలీ అయిన వారు వెంటనే తమకు కేటాయించిన స్టేషన్లలో బాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేశారు.

# గుండుపాపల సొసైటీ అధ్యక్షుడుగా గోపవరం విశ్వనాథరెడ్డి ప్రమాణస్వీకారం



ఛైర్మెన్, డైరెక్టర్స్‌చే ప్రమాణం స్వీకారం చేస్తున్న దృశ్యం

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** మండల పరిధిలోని గుండుపాపల ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ అధ్యక్షుడుగా గోపవరం విశ్వనాథ రెడ్డి మంగళవారం సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ ప్రభాకర్‌రావు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం డైరెక్టర్స్‌గా రూపనగుడి సుబ్బారెడ్డి, గట్టిపాటి రాజశేఖర్‌లచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సొసైటీ ఛైర్మెన్ గోపవరం అమర్నాథ రెడ్డీలు మాట్లాడుతూ రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని సొసైటీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. సొసైటీ ఛైర్మెన్‌గా అవకాశం కల్పించిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ టీడీపీ సీనియర్ నాయకుడు భార్గవరామ్‌నాయుడు టీడీపీ యువనాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డీలకు ప్రత్యేక కృతజ్ఞత తెల్పుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ ప్రభాకర్‌రావు, సొసైటీ ఛైర్మెన్ గోపవరం విశ్వనాథ రెడ్డి, డైరెక్టర్స్ రూపనగుడి సుబ్బారెడ్డి, గట్టిపాటి రాజశేఖర్, సి.ఈ.ఒ (ఇంచార్జి) వెంకట సుబ్బయ్య, సిబ్బంది జె. వెంకట సుబ్బయ్య, మదీశ్వరుడు, ఎన్. మల్లేశ్వర రెడ్డి, సహకార సంఘం సభ్యులు ఎన్. మల్లేశ్వర రెడ్డి, జి ఓబుల్ రెడ్డి, హరిబాబు, వాసు, రమణ, లోకేశ్వరరావు, నీటి సంఘం ప్రెసిడెంట్ ఏర్వ ప్రసాద రెడ్డి, ఎన్. మహేశ్వర రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలోని పోలీసులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు మంగళవారం ఆయా పోలీసు స్టేషన్‌ల పరిధిలో నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న హైవేలు, ముఖ్యమైన కూడలి ప్రాంతాలు, రద్దీ ప్రాంతాలు, తదితర ప్రాంతాల్లో ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ప్రతిఒక్కరు హెల్మెట్ ధరించాలని పోలీసులు తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘిస్తే జరిమానాలు, చర్యలు తీసుకుంటామని తెలిపారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు